2674. (16) [2/820-అపరిశోధితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవ చనం, ''మీలో ఎవరైనా జమ్‌రతుల్ 'అఖబహ్‌కు రమీ చేస్తే, అతనికి భార్యతప్ప మిగిలినవన్నీ ధర్మసమ్మతం అయి పోతాయి,(షర్హ్ సున్నహ్-బ'గవీ/ బలహీన ఆధారాలు).

٢٦٧٥ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٨٢٠/٢)

وَفِيْ رِوَايَةِ أَحْمَدَ وَالنَّسَائِيِّ عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: " إِذَا رَمَى الْجَمَرَةَ فَقَدْ حَلَّ لَهُ كُلُّ شَيْءٍ إِلَّا النِّسَاءَ".

2675. (17) [2/820-అపరిశోధితం]

మరొక ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం ద్వారా, అ'హ్మద్ మరియు నసాయీ' ఉల్లేఖనంలో ఇలా ఉంది, ప్రవక్త (స) ప్రవచనం, 'జమరహ్ ను కంకరరాళ్ళు కొట్టిన తరు వాత, స్త్రీ తప్ప, మిగతా విషయాలన్నీ ధర్మ సమ్మత మయిపోతాయి.'

٢٦٧٦ - [ ١٨ ] (?) (٨٢٠/٢)

وَعَنْهَا قَالَتْ: أَفَاضَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مِنْ آخِرِ يَوْمِهِ حِيْنَ صَلَّى الظّهرَ ثُمَّ رَجَعَ إِلَى مِنًى فَمَكَثَ بِهَا لَيَالِيَ أَيَّامِ التَّشْرِيْقِ يَرْمِي الْجَمْرَةَ إِذَا زَالَتِ الشَّمْسُ كُلُّ جَمْرَةٍ بِسَبْعِ حَصَيَّاتٍ يُكَبِّرُ مَعَ كُلِّ حَصَاةٍ وَيَقِفُ عِنْدَ الْأَوْلَى وَالثَّانِيَةِ فَيُطِيْلُ الْقِيَامَ وَيَتَضَرَّعُ وَيَرْمِي الثَّالِثَةَ فَلَا يَقِفُ عِنْدَهَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2676. (18) [2/820-?]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఖుర్బానీ రోజు చివరి సమయంలో ''జుహ్ర్ నమా'జు ఆచరించి 'తవాఫె ఇఫా'దహ్ చేసారు. ఆ తరువాత మక్కహ్ నుండి మినా తిరిగివచ్చారు.మినాలో తష్‌రీఖ్ దినాలవరకుఉన్నారు. అంటే 11, 12, 13 తేదీల వరకు. ఈ దినాల్లో సూర్యుడు వాలిన తర్వాత ప్రతి జమ్‌రహ్‌పై 7 కంకరరాళ్ళు కొడుతూ ఉన్నారు. ప్రతి కంకరరాయితో 'అల్లాహు అక్బర్,' అని పలు కుతూ ఉన్నారు. అయితే జమ్ రతుల్ ఊలా, జమ్‌రతుస్సా నియలపై కంకర రాళ్ళు కొట్టిన తర్వాత చాలాసేపు వరకు నిలబడి వినయ, వినమ్రతలతో దు'ఆ చేస్తూ ఉన్నారు. కాని జమ్‌రతుల్ 'ఉఖ్‌బపై కంకరరాళ్ళు విసిరి వెంటనే అక్కడి నుండి ముందుకు సాగిపోయేవారు. (అబూ దావూద్)

٢٦٧٧ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٨٢٠/٢)

وَعَنْ أَبِي الْبَدَّاحِ بْنِ عَاصِمِ بْنِ عَدِيٍّ عَنْ أَبِيْهِ قَالَ: رَخَّصَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لِرِعَاءِ الْإِبْلِ فِيْ الْبَيْتُوْتَةِ: أَنْ يَّرْمُوْا يَوْمَ النَّحْرِ ثُمَّ يَجْمَعُوْا رَمْيَ يَوْمَيْنَ بَعْدَ يَوْمِ النَّحْرِفَيَرْمُوْهُ فِيْ أَحَدِهِمَا. رَوَاهُ مَالِكٌ وَالتِّرْمِذِيُّ وَالنِّسَائِيُّ وَقَالَ التِّرْمِذِيُّ : هَذَا حَدِيْثٌ صَحِيْحٌ.

2677. (19) [2/820-అపరిశోధితం]

అబుల్ బద్దా'హ్ బిన్ 'ఆసిమ్ బిన్ 'అదీ తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) ఒంటెల కాపరులకు రాత్రి మినాలో గడిపే అవసరం లేదని, 10వ తేదీన జమ్ రతుల్ 'ఉఖ్‌బహ్‌పై కంకరరాళ్ళు కొట్టి, యౌము న్న'హర్ తర్వాత రెండు రోజుల కంకరరాళ్ళు ఒకే రోజు చేసుకోవాలని ప్రవచించారు, అంటే రెండు రోజుల కంకరరాళ్ళు ఒకే రోజులో కొట్టాలి. ఖుర్బానీ రెండవ రోజైనా లేదా మూడవ రోజైనా చేయవచ్చు.[73] (తిర్మిజి'/దృఢం, నసాయి', మాలిక్)

هَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلِ الثَّالِثُ

ఇందులో మూడవ విభాగం లేదు

=====

## ١١- بَابُ مَا يَجْتَنِبُهُ الْمُحْرِمُ

## 11. ము'హ్‌రిమ్ దూరంగా ఉండవలసిన విషయాలు

'హజ్జ్ ఇ'హ్‌రామ్ ధరించిన తర్వాత ము'హ్‌రిమ్‌కు కొన్ని కట్టు బాట్లు తప్పనిసరి అవుతాయి. ఇ'హ్‌రామ్ కు వ్యతి రేకంగా పాల్పడరాదు. స్త్రీ పురుషులిరువురికీ ఈ కట్టుబాట్లు సరిసమానంగా ఉంటాయి. కొన్ని విషయాల్లో ఇద్దరూ సమానులే. మరికొన్ని విషయాల్లో ఇద్దరిలో తేడా ఉంది.

ఇ'హ్‌రామ్ స్థితిలో పురుషులు ఈ పనులు చేయ రాదు: 1. భార్యతో సంభోగం చేయరాదు. 2. ముద్దు పెట్టు కోరాదు. 3. కలహాలు జగడాలు చేయరాదు. 4. తన లేదా ఇతరుల నికా'హ్ చేయరాదు. 5. అడవి జంతువులను వేటాడరాదు. 6. సుగంధ ద్రవ్యాలు

---

73) వివరణ-2677: జిల్ హిజ్జహ్ 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు మినాలో రాత్రి గడపడం తప్పనిసరి. కాని, ఒంటె కాపరులకు తప్పనిసరి కాదు. ఎందుకంటే వారు ఒంటెలను మేపటానికి, సుదూర అడవుల్లోనికి వెళ్ళ వలసి ఉంటుంది. ప్రతి రాత్రి వచ్చి మినాలో గడపడం వారికి కష్టంగా పరిణ మిస్తుంది. అందువల్ల ప్రవక్త (స) వారి కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని 10వ తేదీన రమీ చేసి ఒంటెలను మేపటానికి వెళ్ళ వచ్చని ఆ తరువాత 11 లేదా 12వ తేదీలకు వచ్చి రెండు రోజుల రమీ ఒకే రోజు పూర్తి చేసుకోవచ్చని అనుమతి ఇచ్చారు.

ఉపయోగించరాదు. 7. తల వెంట్రు కలను కత్తిరించ రాదు, గీయించుకోరాదు. 8. గోళ్ళు కత్తిరించరాదు. 9. పేళ్ళను చంపరాదు. 10. కమీ'జు, పైజామా ధరించ రాదు. 11. పగిడీ ధరించరాదు. 12. టోపీ ధరించరాదు. 13. తల కప్పరాదు. 14. మేజోళ్ళు (సాక్సులు), చేతి మేజోళ్ళు / తొడుగులు (గ్లౌజులు) ధరించరాదు.

ఇ'హ్‌రామ్ స్థితిలో స్త్రీలు ఈ పనులు చేయరాదు: 1. ముఖం కప్పరాదు. 2. గోళ్ళు కత్తిరించరాదు. 3. తల వెంట్రుకలు గీయించరాదు. 4. అడవి జంతువులను వేటాడరాదు. 5. నికా'హ్ చేయరాదు, చేయించరాదు. 6. సంభోగం, దానికి గురిచేసే వాటికి దూరంగా ఉండాలి. 7. జగడాలు, కలహాలు చేయరాదు. 8. స్త్రీలు లబ్బయిక్ అని బిగ్గరగా పలుకరాదు. వీటి గురించి క్రింది 'హదీసు'లో పేర్కొనడం జరిగింది.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٦٧٨ - [ ١ ] ( متفق عليه ) (٨٢١/٢)

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ: أَنَّ رَجُلًا سَأَلَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: مَا يَلْبَسُ الْمُحْرِمُ مِنَ الثِّيَابِ؟ فَقَالَ: "لَا تَلْبَسُوْا الْقُمُصَ وَلَا الْعَمَائِمَ وَلَا السَّرَاوِيْلَاتِ وَلَا الْبَرَانِسَ وَلَا الْخِفَافَ إِلَّا أَحَدٌ لَا يَجِدُ نَعْلَيْنِ فَيَلْبَسُ خُفَّيْنِ وَلْيَقْطَعُهُمَا أَسْفَلَ الْكَعْبَيْنِ وَلَا تَلْبَسُوْا مِنَ الثِّيَابِ شَيْئًا مَسَّهُ زَعْفَرَانٌ وَلَا وَرْسٌ". مُتَّفَقٌ عَلَيْهِ

وَزَادَ الْبُخَارِيُّ فِيْ رِوَايَةٍ: "وَلَا تَنْتَقِبُ الْمَرْأَةُ الْمُحرِمَةُ وَلَا تَلْبَسُ الْقُفَّازَيْنِ".

2678. (1) [2/821-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ఒక వ్యక్తి ప్రవక్త (స)ను ఇ'హ్‌రామ్‌లో ఎటువంటి దుస్తులు ధరించవచ్చని ప్రశ్నించాడు. ప్రవక్త (స) ము'హ్‌రిమ్ కమీ'జు, పగిడి, పైజామా, టోపీ మొదలైనవి ధరించరాదని, శరీరాన్ని తలతో పాటు పూర్తిగా కప్పరాదని, బూట్లు ధరించరాదని, ఒకవేళ చెప్పులు లేకపోతే బూట్లను చీలమండల వరకు కోసి తొడగ వచ్చును. అదేవిధంగా కాషాయ రంగు వస్తువులు సుగంధ పరిమళాలు గల దుస్తులు ధరించరాదని ప్రవచించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీ ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఇ'హ్‌రామ్ స్థితిలో ఉన్న స్త్రీలు ముఖాన్ని కప్పరాదు, చేతి గ్లౌజులు ధరించరాదు, అని ఉంది.

٢٦٧٩ - [ ٢ ] ( متفق عليه ) (٨٢١/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَخْطُبُ وَهُوَ يَقُوْلُ: "إِذَا لَمْ يَجِدِ الْمُحْرِمُ نَعْلَيْنِ لَبِسَ خُفَّيْنِ وَإِذَا لَمْ يَجِدْ إِزَارًا لَبِسَ سَرَاوِيْلَ".

2679. (2) [2/821-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను ప్రసంగంలో ఇలా అంటూ ఉండగా విన్నాను, "ము'హ్‌రిమ్‌కు చెప్పులు లభించని పక్షంలో బూట్లు చీల మండల వరకు కత్తిరించి ధరించవచ్చును. అదేవిధంగా లుంగీ లభించని పక్షంలో పైజామా ధరించవచ్చును." (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٨٠ - [ ٣ ] ( متفق عليه ) (٨٢١/٢)

وَعَنْ يَعْلَى بْنِ أُمَيَّةَ قَال: كُنَّا عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم بِالْجِعِرَّانَةِ إِذْ جَاءَ رَجُلٌ أَعْرَابِيٌّ عَلَيْهِ جُبَّةٌ وَهُوَ مُتَضَمِّخٌ بِالْخُلُوْقِ فَقَالَ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أَحْرَمْتُ بِالْعُمْرَةِ وَهَذِهِ عَلَيَّ.فَقَالَ: "أَمَا الطِّيْبُ الَّذِيْ بِكَ فَاغْسِلْهُ ثَلَاثَ مَرَّاتٍ وَأَمَّا الْجُبَّةُ فَانْزِعْهَا ثُمَّ اصْنَعْ فِيْ عُمْرَتِكَ كَمَا تَصْنَعُ فِيْ حَجِّكَ".

2680. (3) [2/821-ఏకీభవితం]

య'అలా బిన్ 'ఉమయ్యహ్ (ర) కథనం: మేము జి'ఇర్రానహ్ ప్రాంతంలో ప్రవక్త (స) వద్ద కూర్చొని ఉన్నాము. ఒక బదూ' వచ్చాడు. అతడు ఇ'హ్‌రామ్ స్థితిలో సువాస నలతో కూడిన జుబ్బ ధరించి ఉన్నాడు. ఆ వ్యక్తి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను 'ఉమ్‌రహ్ ఇ'హ్‌రామ్ ధరించి ఉన్నాను. నేను ఈ జుబ్బను ధరించి ఉన్నాను, దీనికి సువాసనలు కూడా పూసి ఉన్నాను. ఇప్పుడు నేను ఏం చేయాలి,' అని విన్నవించు కున్నాడు. ప్రవక్త(స) సమాధానం ఇస్తూ, "సువాసనను మూడు సార్లు కడిగివేయి, జుబ్బను విప్పి వేయి, నీవు 'హజ్జ్‌లో చేయవలసిందే ఇ'హ్‌రామ్ లో చేయి" అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٨١ - [ ٤ ] ( صحيح ) (٨٢٢/٢)

وَعَنْ عُثْمَانَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَنْكِحُ الْمُحْرِمُ وَلَا يُنْكِحُ وَلَا يَخْطُبُ". رَوَاهُ مُسْلِمٌ.

2681. (4) [2/822-దృఢం]

'ఉస్మాన్ (ర) కథనం: ము'హ్‌రిమ్ వ్యక్తి నికా'హ్ చేసుకో రాదు, చేయించరాదు. వివాహసందేశం కూడా పంపరాదు. (ముస్లిమ్)

٢٦٨٢ - [ ٥ ] ( متفق عليه ) (٨٢٢/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم تَزَوَّجَ مَيْمُوْنَةَ وَهُوَ مُحْرِمٌ.

2682. (5) [2/822-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇ'హ్‌రామ్ స్థితిలో మైమూనహ్‌తో నికా'హ్ చేసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٨٣ - [ ٦ ] ( صحيح ) (٨٢٢/٢)

وَعَنْ يَزِيْدَ بْنِ الْأَصَمِّ، ابْنِ أُخْتِ مَيْمُوْنَةَ عَنْ مَيْمُوْنَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم تَزَوَّجَهَا وَهُوَ حَلَالٌ. رَوَاهُ مُسْلِمٌ.

قَالَ الشَّيْخُ الْإِمَامُ مُحْيِ السُّنَّةِ رَحِمَهُ اللهُ: وَالْأَكْثَرُوْنَ عَلَى أَنَّهُ تَزَوَّجَهَا حَلَالًا وَ ظَهَرَأَمْرُ تَزْوِيْجِهَا وَهُوَ مُحْرِمٌ ثُمَّ بَنَى بِهَا وَهُوَ حَلَالٌ بِسَرِفَ فِيْ طَرِيْقِ مَكَّةَ .

2683. (6) [2/822-దృఢం]

య'జీద్ బిన్ అ'సమ్, మైమూనహ్ చెల్లెలు కొడుకు, మైమూనహ్ ద్వారా కథనం: ప్రవక్త (స) మైమూనహ్‌తో నికా'హ్ చేసారు. అప్పుడు ప్రవక్త (స) ఇ'హ్‌రామ్ స్థితిలో లేరు. (ముస్లిమ్)

ఇమామ్ ము'హ్‌యుస్సున్నహ్ (రహ్మ) మరియు ఇతర ధార్మిక పండితుల్లో అత్యధికులు, ప్రవక్త (స) మైమూనహ్ (ర) తో ఇ'హ్‌రామ్‌లో లేని స్థితిలో పెళ్ళి చేసుకున్నారని, అయితే అతని (స) పెళ్ళి విషయం ఇ'హ్‌రామ్ ధరించిన తర్వాత అందరికీ తెలిసిందని, ఆ తరువాత అతను (స) తన భార్యతో ఇ'హ్‌రామ్‌లో లేని స్థితిలో సంభోగం చేసారని, ఆ స్థలం మక్కహ్ మార్గంలో ఉన్న సరిఫ్ అని అభిప్రాయ పడ్డారు.[74]

٢٦٨٤ - [ ٧ ] ( متفق عليه ) (٨٢٢/٢)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَغْسِلُ رَأْسَهُ وَهُوَ مُحْرِمٌ.

2684. (7) [2/822-ఏకీభవితం]

అబూ అయ్యూబ్ (ర) కథనం: ఇ'హ్‌రామ్ స్థితిలో ప్రవక్త (స) తన తలను కడుక్కునేవారు.[75] (బు'ఖారీ).

٢٦٨٥ - [ ٨ ] ( متفق عليه ) (٨٢٢/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: احْتَجَمَ النَّبِيُّ صلى الله عليه وسلم وَهُوَ مُحْرِمٌ.

2685. (8) [2/822-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇ'హ్రామ్ స్థితిలో కొమ్ము (హిజామహ్) చేయించుకున్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٨٦ - [ ٩ ] ( صحيح ) (٨٢٢/٢)

وَعَنْ عُثْمَانَ حَدَّثَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ الرَّجُلِ إِذَا اشْتَكَى عَيْنَيْهِ وَهُوَ مُحْرِمٌ ضَمَّدَهُمَا بِالصَّبِرِ. رَوَاهُ مُسْلِمٌ.

2686. (9) [2/822-దృఢం]

'ఉస్మాన్ (ర) కథనం: ప్రవకేత (స)ను ఇ'హ్‌రామ్ స్థితిలో ఉన్న ఒక వ్యక్తి తన కళ్ళు నొప్పిగా ఉన్నాయని

---

74) వివరణ-2683: మైమూనహ్ వితంతువు. ప్రజలు ఆమెను గురించి ప్రవక్త (స)కు తెలియపర్చారు. ప్రవక్త (స) ఉ'మ్‌రహ్ కొరకు వెళుతున్నారు. సరిఫ్‌లో ఆగారు. ఆ సమయంలో మైమూనహ్ కూడా అక్కడే ఉన్నారు. అక్కడే వివాహం జరిగింది. శోభనం కూడా అక్కడే జరిగింది. ఆ తరువాత ప్రవక్త (స) ఇ'హ్‌రామ్ ధరించారు. ఇది ప్రవక్త (స) చివరి నికాహ్. మైమూనహ్ ప్రవక్త (స) చివరి భార్య. (తబ్‌రీ). అంతేకాదు మైమూనహ్ కూడా తన పెళ్ళి ప్రవక్త (స) ఇ'హ్‌రామ్‌లో లేనప్పుడు జరిగిందని తెలియజేసారు. అంటే ఇ'హ్ రామ్ ధరించలేదు. 'ఉస్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ము'హ్‌రిమ్ వ్యక్తి నికా'హ్ చేసుకోరాదు, చేయించ రాదు." ఈ రెండు ఉల్లేఖనాల ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే ము'హ్‌రిమ్ వ్యక్తి ఇ'హ్‌రామ్ స్థితిలో నికా'హ్ చేయరాదు. మాలిక్, షాఫయి, 'అహ్ మద్, ధార్మిక పండితులు 'హదీసు' వేత్తలు ఇ'హ్‌రామ్ లో నికా'హ్ చేయరాదని అభిప్రాయపడ్డారు. అయితే ఇబ్నె 'అబ్బాస్ (ర) 'హదీసు' ద్వారా ప్రవక్త (స) ఇ'హ్ రామ్ స్థితిలో నికా'హ్ చేసారని తెలుస్తుంది. దీన్ని గురించి ఇమాము ము'హ్‌యుస్సున్నహ్ మరియు 'హదీసు'వేత్తలు ఇలా అభిప్రాయపడుతున్నారు. "ప్రవక్త (స) పెళ్ళి ఇ'హ్‌రామ్‌లో లేనప్పుడు జరిగింది. అయితే పెళ్ళయిన సంగతి ఇ'హ్‌రామ్ ధరించిన తరువాత తెలిసింది. లేదా మరోవిధంగా ప్రవక్త (స) 'హరమ్‌లో ఇ'హ్‌రామ్ స్థితిలో లేనప్పుడు పెళ్ళి జరిగింది. 'హరమ్ లో ఉండేవారిని కూడా ము'హ్‌రిమ్ అంటారు. అందు వల్ల ఇలా అనడం జరిగింది.

75) వివరణ-2684: ఈ 'హదీసు' ద్వారా ము'హ్‌రిమ్ స్నానం చేసినా, తల కడుక్కున్నా మరేం ఫరవాలేదని తెలిసింది. అయితే వెంట్రుకలు రాలరాదు.

విన్నవించు కున్నాడు. దానికి ప్రవక్త (స) మందు రాసుకోమని అనుమతి ఇచ్చారు.[76] (ముస్లిమ్)

٢٦٨٧ - [ ١٠ ] ( صحيح ) (٨٢٢/٢)

وَعَنْ أُمِّ الْحُصَيْنِ قَالَتْ: رَأَيْتُ أُسَامَةَ وَبِلَالًا وَأَحَدُهُمَا آخِذٌ بِخِطَامِ نَاقَةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. وَالْآخَرُ رَافِعٌ ثَوْبَهُ يَسْتُرُهُ مِنَ الْحَرِّ حَتَّى رَمَى جَمْرَةَ الْعَقَبَةِ . رَوَاهُ مُسْلِمٌ.

2687. (10) [2/822-దృఢం]

ఉమ్ముల్ 'హు'సైన్ (ర) కథనం: నేను ఉసామహ్‌ను మరియు బిలాల్‌ను చూచాను. వారిలో ఒకరు ప్రవక్త (స) యొక్క ఒంటె కళ్ళాన్ని పట్టుకొని ఉన్నారు. మరొకరు ప్రవక్త (స) తలపై వస్త్రం ద్వారా నీడ కల్పిస్తున్నారు, ప్రవక్త (స)పై ఎండ పడకుండా ఉండటానికి చివరికి ప్రవక్త (స) జమ్‌రతుల్ 'ఉఖ్ బహ్‌ను రమీ చేసుకున్నారు.[77] (ముస్లిమ్)

٢٦٨٨ - [ ١١ ] ( متفق عليه ) (٨٢٣/٢)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم مَرَّ بِهِ وَهُوَ بِالْحُدَيْبِيَةِ قَبْلَ أَنْ يَدْخُلَ مَكَّةَ وَهُوَ مُحْرِمٌ وَهُوَ يُوْقِدُ تَحْتَ قِدْرٍ وَالْقَمْلُ تَتَهَافَتُ عَلَى وَجْهِهِ فَقَالَ: "أَتُؤْذِيْكَ هَوَامُّكَ؟". قَالَ: نَعَمْ. قَالَ: "فَاحْلِقْ رَأْسَكَ وَأَطْعِمْ فَرَقًا بَيْنَ سِتَّةِ مَسَاكِيْنَ". وَالْفَرَقُ: ثَلَاثَةُ آصُعٍ: "أَوْ صُمْ ثَلَاثَةَ أَيَّامٍ أَوِانْسُكْ نَسِيْكَةً".

2688. (11) [2/823-ఏకీభవితం]

క'అబ్ బిన్ 'ఉజ్‌రహ్ (ర) కథనం: ప్రవక్త(స) అతని ప్రక్క నుండి వెళ్ళారు. అప్పుడతను హుదైబియహ్‌లో ఉన్నారు. ఇంకా మక్కలో ప్రవేశించలేదు. అప్పుడతను ము'హ్‌రిమ్‌గా ఉన్నారు. పొయ్యిమీద గిన్నె ఉంది. క్రింద మంట పెడుతున్నారు. అతని తలలోని పేలు అతని ముఖంపై పడుతున్నాయి. అది చూచి ప్రవక్త (స) అతన్ని ఉద్దేశించి, "నీ తలలోని పేలు నీకు బాధ పెడుతున్నాయా?" అని అన్నారు. దానికి అతను, 'అవును,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'నువ్వు నీ తల వెంట్రుకలను గీయించుకో, దానికి బదులు ఒక ఫర్ఖ్ ఆహార ధాన్యాలు, 6 గురు పేదల్లో పంచిపెట్టు,' అని అన్నారు . ఒక ఫర్ఖ్ 3 'సా'అలు అవుతుంది. (ఒక 'సా'అ 2 ½ సేర్లు అవుతుంది. అంటే సుమారు 10 ½ సేర్లు అవుతాయి). లేదా 3 ఉపవాసాలు ఉండు. లేదా ఒక మేక ఖుర్‌బానీ ఇవ్వు అని ఉపదేశించారు.[78] (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٦٨٩ - [ ١٢ ] ( لم تتم دراسته ) (٨٢٣/٢)

عَنِ ابْنِ عُمَرَ: أَنَّهُ سَمِعَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَنْهَى النِّسَاءَ فِيْ إِحْرَامِهِنَّ عَنِ الْقُفَّازَيْنِ وَالنِّقَابِ وَمَا مَسَّ الْوَرْسُ وَالزَّعْفَرَانُ مِنَ الثِّيَابِ وَلْتَلْبَسْ بَعْدَ ذٰلِكَ مَا أَحَبَّتْ مِنْ أَلْوَانِ الثِّيَابِ مُعَصْفَرٍ أَوْخَزٍّ أَوْ حُلِيٍّ أَوْ سَرَاوِيْلَ أَوْ قَمِيْصٍ أَوْ خُفٍّ . رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2689. (12) [2/823-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా విన్నాను, "ప్రవక్త (స) స్త్రీలను ఇ'హ్‌రామ్ స్థితిలో గ్లౌజులుధరించటాన్నుండి, ముఖం కప్పు కోవటాన్నుండి, కాషాయ రంగు దుస్తులు ధరించ టాన్నుండి వారించేవారు. ఇ'హ్‌రామ్ దుస్తులు తొల గించిన తర్వాత తనకిష్టమైన దుస్తుల్ని ధరించ వచ్చును. అంటే రంగురంగుల దుస్తులు, అల్లికలు గలవి, పట్టుదుస్తులు, ఆభరణాలు, కమీ'జు, పైజామా, సాక్సులు, బూట్లు మొదలైనవి. (అబూ దావూద్)

٢٦٩٠ - [ ١٣ ] ( صحيح ) (٨٢٣/٢)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ الرُّكْبَانُ يَمُرُّوْنَ بِنَا وَنَحْنُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مُحْرِمَاتٌ فَإِذَا جَاذُوْا

---

76) వివరణ-2686: ఈ 'హదీసు' ద్వారా ఇ'హ్‌రామ్ స్థితిలో కంటి చికిత్స చేయించుకోవచ్చు. అయితే సువాసనతో కూడినది కాకూడదు.

77) వివరణ-2687: ఈ 'హదీసు' ద్వారా ఒకవేళ ఎండ నుండి రక్షణ కోసం గొడుగు ఉపయోగిస్తే ఉపయోగించవచ్చును. అయితే తలపై వస్త్రం పడరాదు.

78) వివరణ-2688: ఇ'హ్‌రామ్ స్థితిలో తల వెంట్రుకలు కత్తిరించటం, గీయించటం నిషేధించబడింది. ఒకవేళ ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో గీయించుకునే అవసరం ఏర్పడితే దాని పరిహారం తప్పకుండా చెల్లించాలి. అంటే 6 గురు పేదలకు అన్నం పెట్టాలి. లేదా 3 ఉపవాసాలు ఉండాలి. లేదా ఒక మేకను ఖుర్‌బానీ చేయాలి. ఖుర్‌బానీలో అల్లాహ్ **ఆదేశం:** "...కానీ, మీలో ఎవడైనా వ్యాధిగ్రస్తుడై ఉంటే లేదా అతని తలకు బాధ ఉంటే (శిరోముండనం చేసుకొని) దానికి పరిహారంగా (**3** రోజులు) ఉపవాసం ఉండాలి. లేదా దాన ధర్మాలు చేయాలి (**6** గురు నిరుపేదలకు భోజనం పెట్టాలి), లేదా బలిఇవ్వాలి... " (అల్ బఖరహ్, **2:196**)

بِنَا سَدَلَتْ إِحْدَانَا جِلْبَابَهَا مِنْ رَّأْسِهَا عَلَى وَجْهِهَا فَإِذَا جَاوَزُوْنَا كَشَفْنَاهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَلِابْنِ مَاجَهُ مَعْنَاهُ.

2690. (13) [2/823-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: "మేము స్త్రీలు ఇ'హ్రామ్ స్థితిలో ప్రవక్త (స) వెంట ఉండేవారం. మా ప్రక్కనుండి బిడారాలు వెళ్ళేవి. వాళ్ళు మా ప్రక్క నుండి వెళ్ళి నప్పుడు మేము మా దుప్పట్లను మా ముఖాలపై వేసుకునే వారం, వాళ్ళు వెళ్ళిన తర్వాత మళ్ళీ మా దుప్పట్లను దించుకునే వారం. (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٦٩١ - [ ١٤ ] ( لم تتم دراسته ) (٨٢٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَدَّهِنُ بِالزَّيْتِ وَهُوَ مُحْرِمٌ غَيْرَ الْمُقَتَّتِ يَعْنِيْ غَيْرَ الْمُطَيَّبِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

2691. (14) [2/823-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ము'హ్రిమ్‌గా ఉన్నప్పుడు సువాసన లేని 'జైతూన్ నూనె వినియోగించే వారు.[79] (తిర్మిజి')

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٦٩٢ - [ ١٥ ] (?) (٨٢٤/٢)

عَنْ نَافِعٍ أَنَّ ابْنَ عُمَرَ وَجَدَ الْقُرَّ فَقَالَ: أَلْقِ عَلَيَّ ثَوْبًا نَافِعُ فَأَلْقَيْتُ عَلَيْهِ بُرْنُسًا فَقَالَ: تُلْقِيْ عَلَيَّ هَذَا وَقَدْ نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يَّلْبَسَهُ الْمُحْرِمُ؟ رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2692. (15) [2/824-?]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్‌కు చలి తగల సాగింది. అతను నన్ను, 'ఓ నా'ఫె బట్టకప్పు' అని అన్నారు. నేను అతనిపై వర్షంలో ఉపయోగించే దుప్పటి కప్పాను. దానికి అతను నీవు నాపై ఎలాంటి వస్త్రం వేసావంటే, ప్రవక్త (స) ము'హ్రిమ్‌ను అటువంటి వస్త్రం ధరించరాదని వారించారు.[80] (అబూ దావూద్)

٢٦٩٣ - [ ١٦ ] ( متفق عليه ) (٨٢٤/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَالِكِ بْنِ بُحَيْنَةَ قَالَ: احْتَجَمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ مُحْرِمٌ بِلَحْيِ جَمَلٍ مِّنْ طَرِيْقِ مَكَّةَ فِيْ وَسَطِ رَأْسِهِ.

2693. (16) [2/824-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) ఇ'హ్రామ్ స్థితిలో తన తలమధ్య కొమ్ము చేయించు కున్నారు. ఇది మక్కహ్ మార్గంలో ఉన్న ల'హ్యి జమల్ ప్రదేశంలో జరిగింది. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٦٩٤ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٨٢٤/٢)

وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: احْتَجَمَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ مُحْرِمٌ عَلَى ظَهْرِ الْقَدَمِ مِنْ وَّجَعٍ كَانَ بِهِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

2694. (17) [2/824-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) పాదాల కింద చాలా నొప్పిగా ఉండేది. అందువల్ల ప్రవక్త (స) కొమ్ము చేయించు కున్నారు. (అబూ దావూద్, నసాయి')

٢٦٩٥ - [ ١٨ ] (?) (٨٢٤/٢)

وَعَنْ أَبِيْ رَافِعٍ قَالَ: تَزَوَّجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مَيْمُوْنَةَ وَهُوَ حَلَالٌ وَبَنَى بِهَا وَهُوَ حَلَالٌ وَكُنْتُ أَنَا الرَّسُوْلَ بَيْنَهُمَا. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ.

2695. (18) [2/824-?]

అబూ రా'ఫె (ర) కథనం: ప్రవక్త (స) ము'హ్రిమ్‌గా లేనప్పుడు మైమూనహ్ (ర) తో నికా'హ్ చేసుకున్నారు. అంటే ఇ'హ్రామ్ స్థితిలో లేరు. ఆ తరువాత శోభనం జరిగింది. నేను వారిద్దరి మధ్య రాయబారిగా ఉన్నాను. (అ'హ్మద్, తిర్మిజి')

=====

## ١٢- بَابُ الْمُحْرِمُ يَجْتَنِبُ الصَّيْدَ

## 12.ము'హ్రిమ్ వేటాడరాదు

అంటే ఇ'హ్రామ్ స్థితిలో అడవి జంతువులను వేటాడ రాదు, వేటాడేవారికి సహాయమూ చేయరాదు. అడవి జంతువుపైపు సైగకూడా చేయరాదు. అయితే సముద్రపు వేట చేయవచ్చును. అల్లాహ్ **ఆదేశం:** "ఓ విశ్వాసులారా! మీరు ఇ'హ్రామ్ స్థితిలో ఉన్నప్పుడు వేటాడకండి. మీలో ఎవరైనా బుద్ధి పూర్వకంగా వేటచేస్తే, అతడు చంపిన జంతువుతో సరితూగే ఒక పశువును పరిహారంగా సమర్పించుకోవాలి. దానిని (ఆ పశువును) మీలో న్యాయ వర్తులైన ఇద్దరు వ్యక్తులు నిర్ణయించాలి. పశువును ఖుర్బానీ కొరకు

---

79) వివరణ-2691: అంటే సాధారణ నూనె వినియోగించ వచ్చు. సువాసన గల నూనె వినియోగించరాదు.

80) వివరణ-2692: బుర్‌నుస్ అంటే రెయిన్ కోట్ వంటిది. దీన్ని వర్షంలో ఉపయోగిస్తారు. అబ్దుల్లాహ్ దాన్ని ఎందుకు వద్దన్నారంటే అది కుట్టబడి ఉంటుంది. ఇంకా తల కూడా కప్పబడిపోతుంది.